## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



**వికారాబాద్, సెప్టెంబరు22, ప్రభాతవార్త**: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదుల ు సత్వరమే పరిష్క రించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులువచ్చాయి. జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదు దారులు తమ సమస్యలు అదనపు కలెక్టర్ తో పాటు డిఆర్ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదులు సమర్పించారు..అట్టి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూసమస్యలు, ఆసరా పెన్షన్‌లకు సంబంధించిన పిర్యాదులువచ్చాయన్ని తెలిపారు. వివిధ శాఖలజిల్లాఅధికారులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## వైభవంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**ఆమనగల్లు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో సోమవారం శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఉత్స వాలకు పెద్దసంఖ్యలో భక్తులు హాజరై బాలత్రిపురసుందరీదేవితోపాటు ప్రధాన ఆలయంలోని వాసవిమాతను దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మరాంమోహన్‌గుప్త ఆధ్వర్యంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీకన్యకపరమేశ్వరి దేవాలయం హోమాలు, ప్రత్యేక పూజలతో విరజిల్లింది. వీరబొమ్మ మాధవి రాంమోహన్‌గుప్త, బికుమాండ్ల వాసవిరమేశ్ దంపతులు హోమం పూజలలో పాల్గొన్నారు. కాగా ఉత్స వాల నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు కావలసిన వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటి ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, ఆకుదొర శ్రీను, అర్థం లక్ష్మయ్య, పాండయ్య, మంచుకొండ చంద్రశేఖర్, మంచుకొండ విష్ణువర్ధన్, బికుమాండ్ల యాదయ్యగుప్త, మెండెం చంద్రశేఖర్‌గుప్త, కండె సుమన్, తేజ, నాగరాజు, ఆనంద్, ఉన్నారు.

## క్రీడల కోసం స్థలాన్ని కేటాయించాలని వినతి



**శామీర్‌పేట్, సెప్టెంబరు22, ప్రభాతవార్త:** మూడుచింతలపల్లి మున్సిపల్ జగ్గంగూడలోని క్రీడాప్రాంగణంకు సంబంధించిన కోర్టు కేసు స్టేవేకెట్ చేయించి మహిళలు బతుకమ్మ, యువకులు క్రీడలు ఆడుకోవడానికి అందుబాటులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికాగుప్తాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మూడుచింతలపల్లి తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు ఈవిషయమై వినతిపత్రాలు సమర్పించి సమస్యను తెలియజేశామని వారు తెలిపారు. మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గూడ భూపాల్‌రెడ్డి, తోకల అనిల్‌రెడ్డి, తోకల ధర్మారెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, జింకల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ

**మాజీ ఎమ్మెల్యే అంజియ్య యాదవ్**



**కేశంపేట సెప్టెంబరు 22 ప్రభాతవార్త**

తీరొక్క పువ్వులనుపూజించే పండగ, తెలంగాణలో ఆడపడుచులు ఆనందంగా జరుపుకునే జరుపుకునే అతిపెద్ద పండగ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనం షాద్‌నగర్‌మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండగకువారంరోజులముందునుండే బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర పర్వదినాలలో ముఖ్యమైన దసరా పండుగ రోజు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడపరచుకు ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరమే మన ప్రాంత పర్వదినాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా, స్వేచ్ఛగా ఉంటారో ఆ ప్రాంతంలో లక్ష్మీ కళకళలాడుతుందని, దేవతలు సంచరిస్తారనే నానుడి ఉందని గుర్తు చేశారు. గ్రామ మహిళల సంతోషం కోసం ప్రేమ్ కుమార్ గౌడ్ సొంత ఖర్చులతో బతుకమ్మ చీరలను ఉచితంగా అందజేయడం అభినందనీయమని కొనియాడారు., గ్రామంలో ఎవరికీ ఎటువంటి సమస్య వచ్చినా దగ్గరుండి తమ సమస్యలను తీర్చుతున్న యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ముదిరాజ్, కేశంపేట మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు , మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీ నారాయణ గౌడ్, కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకటట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, అల్వాల సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్, సీనియర్ నాయకులు సాజిద్, మాజీ కో ఆప్షన్ నెంబర్ జమాల్ ఖాన్, పీఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పి. అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు బాలరాజ్, నవీన్ వెంకటేష్, దశరథం, యాదయ్య, శ్రీను, రాజు, రామ్ రెడ్డి, కంచుకోట బాలరాజు తదితరులు మరియు గ్రామ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మిత్ర బృందం ఉదయ్ కుమార్, దశరథం, అరవింద్, శేఖర్, రామకృష్ణారెడ్డి ,శ్రీశైలం, లింగం, రాములు, ఆసిఫ్ , శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణాకర్ ,ఆగం రెడ్డి గ్రామానికి చెందిన మహిళలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చే వరకు పోరాడదాం




**ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త**: అభివృద్ధి పేరిట చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్ అన్నారు. భూస్వాముల కాపాడేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం దురాలోచనతో కొత్త అలైన్‌మెంట్ తయారు చేసిందని, కొత్త మ్యాపుతో చిన్న,సన్నకారు రైతులు భూములు కోల్పోయి రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆయన ఘాటుగా విమర్శించారు. ట్రిబుల్‌ఆర్ రోడ్డు పాత అలైన్‌మెంట్‌తో నిర్మించాలని అంతవరకు రైతులతో పోరాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాలో కొత్త అలైన్‌మెంట్‌తో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులతో సోమవారం ఆమనగల్లు పట్టణంలోని వెంకటనర్సింహ్మ గార్డెన్స్‌లో భూఅవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు రైతు సంఘం నాయకుడు కానుగుల వెంకటయ్య అధ్యక్షత వహించగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడి భూములు కోల్పోతున్న రైతులకు భూ అవగాహన, ట్రిబుల్‌ఆర్‌లో ఎదురవుతున్న నష్టాలను వివరించి అవగాహన కల్పించారు. పాత అలైన్‌మెంట్ అమలు చేసేంతవరకు వెనక్కి తగ్గేదే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదోడి పొట్టకొడుతూ భూస్వాములను కాపాడడం కాంగ్రేస్ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. వ్యవసాయం చేసుకుని జీవనోపాధి పొందే చిన్న,సన్న కారు రైతులు విలువైన భూములు కోల్పోతే భవిష్యత్తు అంధకారమవుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాబోవు రోజులలో పోరాటాన్ని మరింత ఉదృతం చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం జరిగితే ఎంతటి పోరాటానికైన సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బాక రామచందర్, పి. అంజయ్య, ఎం. యాదయ్య, గుమ్మడి కురుమయ్య, పిప్పళ్ళ శివశంకర్, దొడ్డి పరమేశ్, గడిగ వెంకటస్వామి, పబ్బతి శ్రీను, సంజీవరెడ్డి, జైపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, జంగారెడ్డి, కొత్తపల్లి రాములు, శ్రీనివాస్, నరసింహ, శంకర్, ఆరోగ్యరెడ్డి, అంజి, వెంకటేశ్, మాధవరెడ్డి ఉన్నారు

# రహదారుల నిర్మాణానికి భూ సేకరణ నెలాఖరు లోపు పూర్తి చేయాలి

## సిఎం రేవంత్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, సెప్టెంబరు22, ప్రభాతవార్త**: జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ ను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం డా.బి. ఆర్.అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. దసరాపండుగకు ముందే అన్ని ప నులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాల ు వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ల ను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూముల ు సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ ప నులు ఆలస్యమవకుండా ప్రతి కేసు ను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేసారు. హైదరాబాద్-శ్రీశైలం హైవే లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి వీలైనంత త్వరగా అ నుమతులు తీసుకోవాలని, భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో భూసేకరణ ప్రక్రియ ు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, జాప్యంజరిగితేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా వీడియో కాన్ఫరె న్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సిఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

# మాతా శిశుఆసుపత్రిలో దారుణం !

**కడుపులో బిడ్డతో.. కన్ను మూసిన గర్భిణి నిర్లక్ష్యమే కారణమని బందువుల ఆందోళన**



ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న బాధితులు

**తాండూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిలో దారుణం చోటు చేసుకుంది. కడుపులో బిడ్డతోపాటునిండుగర్భిణి కన్ను మూసింది. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బాధిత కుటుంబసభ్యులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ సంఘటన తీవ్రంగాకలచివేసింది.ఇందుకు సంబందించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడంగల్ నియోజకవర్గం రావులపల్లికి చెందిన అఖిల(23)ను కర్ణాటక రాష్ట్రం యానగుంది సమీపంలో ఉన్న ఓ గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి ఇదివరకే ఒక పాప ఉంది. అఖిల రెండో సారి కాన్పు కోసం తల్లిగారి ఊరు రావులపల్లికి వచ్చింది. ఆదివారం నొప్పులు రావడంతో తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి అఖిలను తీసుకువచ్చారు. సోమవారం తెల్లవారు జామున అఖిల కడుపులో బిడ్డ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, వేరే ఆసుపత్రికి తీసుకువెళ్లాలనివైద్యులు కుటుంబీకులకు సూచించారు. కొద్ది సేపటికే అఖిల కడుపులో బిడ్డతో పాటు మృతి చెందింది. అయితే, అఖిల కాన్పు విషయంలో విధుల్లో ఉన్న వైద్యురాలు నిర్లక్ష్యం వహించారని కుటుంబీకులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. అఖిలను ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే వైద్యులు స్పందించి ఉంటే తల్లి బిడ్డ బతికేదని కన్నీటి పర్యంతమయ్యారు. వైద్యులతో వాదనకు దిగడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యురాలిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన ఆసుపత్రి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న యాలాల ఎస్ఐ విఠల్‌రెడ్డి సిబ్బందితో కలిసి మాతాశిశు ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యులు, బాధితులతో మాట్లాడారు. ఆసుపత్రి సూపరిండెంట్, ఆర్ఎంఓ ఆసుపత్రికి చేరుకొని జరిగిన సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోవైపు మాతా శిశు ఆసుపత్రిపైగతం నుండి కూడా విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వస్తే.. సాకులు చూపిస్తూ..ప్రైవేట్‌కురిఫర్ చేస్తున్నార ంటూ ఆరోపణల ుకూడాఉన్నాయి.ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు తమప్రైవేట్ ఆసుపత్రులకు ఇచ్చినంత సమయంకూడాప్రభుత్వ ఆసుపత్రికి ఇవ్వడంలేదంటూ పలువురుబహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.




తాండూరులోని మాతా శిశు ఆసుపత్రి.

## యాచారంలో బిజెపి స్వచ్ఛ భారత్..

**యాచారం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**
ప్రధానమంత్రినరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోస్వచ్ఛభారత్‌కార్యక్రమాన్ని సోమ వారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడుజరుపులవిజయ్‌నాయక్ ఆధ్వర్యంలో యాచారం ప్రభుత్వ ఆస్పత్రిలో పరిసరాలు శుభ్రం చేశారు. ఆస్పత్రి నీళ్ల ట్యాంక్ ను కడిగి, ఆస్పత్రి ఆవరణంలో ఉన్నా చెత్త, చేదారాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తొలగించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. .దేశాభివృద్ధితో పాటు, దేశ శుభ్రత ఎంతో ప్రధానమైన విషయం గా పరిగణలోకి తీసుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, ఆంబోజి జగదీష్ యాదవ్, రాయికంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్,నారి మల్ల రమేష్, గొరిగే బీరప్ప, పుప్పాల శాంతికుమార్, నడికుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, పల్లపు రవి,పల్లపు విజయ్, జపాల శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.



## ప్రజావాణి ధరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి ఏసీ రాధికాగుప్తా 95 ధఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలకొర్చి వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో కలెక్టరేట్‌కు వస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ధరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. తిరస్కరించిన ధరఖాస్తులను తగిన కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ధరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

## యూరియ కోసం డిష్యుం డిష్యుం !

**యూరియ అవస్థలు ఇంతింత కాదయా !!**
**తెల్లవారు జాము నుంచే క్యూలో నిలుచున్న రైతులు**
**ఓపిక నశించి చెప్పులను క్యూలైన్లో పెట్టిన రైతులు !**

**పెద్దేముల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** యూరియ అవస్థలు ఇంతింత కాదయా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు సరిపడా యూరియ ఇచ్చెదెన్నడో తమ అవస్థలు తీరెదెన్నడోనని రైతులు ఆగమాగం అవుతున్నారు, ఖరీఫ్ సీజన్ నుంచే యూరియ లభించక రైతులు ఆరిగోస పడుతున్నారు. అప్పుడిప్పుడువచ్చె యూరియ ఏ మాత్రము సరిపోక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో ఆదివారం నాడు 450 బస్తాలు యూరియ వచ్చింది. సోమవారం తెల్లవారు జాము 4 గంటల నుంచే రైతులు సొసైటి వద్ద క్యూలైన్లో నిలుచున్నారు. ఓపిక నశించిన రైతులు తమ చెప్పులనుక్యూ వరుసలో పెట్టారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన యూరియ ఒక్క వ్యక్తికి ఒక యూరియ చొప్పున సరఫరా చేశారు. తమ పాదరక్షలను క్యూ వరుసలో పెట్టిన రైతులు క్యూలైన్లో నిలబడడానికి వెళ్ళగా తోపులాట ప్రారంభమైంది. నేను ముందు అంటే నేను ముందు అంటు రైతులు ఘర్షణకు దిగారు.యూరియ కోసం పురుషులే కాకుండా మహిళలు కూడా పెద్దఎత్తున సొసైటి వద్ద క్యూలైన్లో నిలుచున్నారు. అక్కడ ఘర్షణ వాతవరణం ఏర్పడటంతో మహిళలుఇబ్బందులు పడ్డారు. పోలీసులు సొసైటి వద్దకు చేరుకొని యూరియ సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. సొసైటికి 450 బస్తాలు మాత్రమే యూరియ రావడంతో అవి సరిపోక నిరాశతో చాలమంది రైతులు వెనుదిరిగారు. తెల్లవారు జామున వచ్చిన తమకు యూరియ దొరకలేదని రైతులు ఆందోళనవ్యక్తంచేశారు. పంటలకు సరిపడా యూరియ వచ్చెదెన్నడో తమ కష్టాలు తీరెదెన్నడోనని రైతులు ఏకరువు పెడుతున్నారు.




# ప్రజావాణిని పట్టించుకోరా...!

**-పలు శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరు**
**-కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న అధికారులు**

**ధారూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సమస్యల ు పరిక్షించేందుకు ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీలు తీసుకునే అధికారులే కరువయ్యారు. ప్రజావాణిలో అర్జీదారులు తమ సమస్యల ు అధికారుల దృష్టికి తీసుకెళ్దాం అన్నపలుశాఖలఅధికారులు సమయపాలన పాటించకపోవడంతో పాటు గైర్హాజరవ్వడంతో అర్జీదారులు చేసేది ఏమి లేక వె ు తిరిగి వెళ్తున్నామని అంటున్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి రెండు శాఖల అధికారులు మాత్రమే ప్రజావాణికి హాజరయ్యారు. సర్వత్ర సమస్యలు పరిష్కరించాల్సిన పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడం తో కుర్చీలు బోసిపోయాయి. ప్రజావాణి కి ఒకటి దరఖాస్తు వచ్చింది. అయితే ఎంపీడీవో, ఎంపీఓ ఎన్నికల పని నిమిత్తం కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లాలని సిబ్బంది తెలిపారు. ఇదే విషయమై ఎంపీడీవో నర్సింలు ను వివరణ కోరడానికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేరు.

**-అధికారుల నిర్లక్ష్యం.. తీరని సమస్యలు...**




ప్రజావాణికి హాజరు అయిన ఎంపిడిఓ కార్యాలయం సూపర్డెంట్ సుశీల్, ఎపిఓ రాములు

ధారూర్ మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరు కావడం పరిపాటిగా మారింది. ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తమ సమస్యల ు అధికారులకు విన్నవించుకుంటారు. కానీ ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరు కావడం లేదు. దీంతో సమస్యలు పరిష్కారంకాకపోవడంతోపలుమార్లుతిరగాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అన్నిశాఖలఅధికారులు అందుబాటులోఉండేలాచర్యలు తీసుకోవా లని ప్రజలు కోరుతున్నారు.

# పండగల ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

-మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి



బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి, సిబ్బంది తదితరులు

**వెల్దుర్తి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
రానున్న దసరా, బతుకమ్మ పండగ సంబరాల సందర్భంగా వసతుల ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన నర్సాపూర్ పట్టణంలోని పలు కాలనీలలో బతుకమ్మలు ఆడే ప్రదేశాలను రాయరావు చెరువువద్ద గల బతుకమ్మ ఘాట్లను,, హనుమంతపూర్ చెరువువద్ద గల బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మలు ఆడే స్థలంలో వీధిదీపాలను ఏర్పాటు చేయాలని, అవసరమున్న చోట రోడ్లలో మొరం వేయాలని, అంతేగాక రాయరావు చెరువు హనుమంతపూర్ చెరువువద్ద గల బతుకమ్మ ఘాట్ల వద్ద అన్ని వసతులు కల్పించేవిధంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. దసరాకు సంబంధించిన ఏర్పాట్లు సైతం చేయాలని ఆయన సూచించారు. ఈ మున్సిపల్ వార్డు అధికారులు రాములు, ఉదయ్ కుమార్, ఎఈ శ్రీకాంత్, సిబ్బంది వినీత్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మురళి, విష్ణు, జవాన్లు, ఎల్లయ్య, జనార్ధన్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

**రామాయంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలకేంద్రంలోని శ్రీమహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తరనామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. రంగురంగుల పూలమాలలు, పట్టువస్త్రాలతో అమ్మవారిని అందంగా అలంకరించి, ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. మొదటిరోజు అమ్మవారికి విశేషపూజల అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళాభక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులుపాల్గొని అమ్మవారికృపకు పాత్రులుకావాలని ఆలయకమిటీ చైర్మన్ సరాపు పాండురంగచారి, కార్యనిర్వహణాధికారి రవికుమార్ పిలుపునిచ్చారు. ఒకటోతేదీ బుధవారం సాయంత్రం కలశోత్సవము, అమ్మవారికి పల్లకిసేవ జరుగుతుందని, అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. అలాగే ప్రతిరోజు 6.30గంటలకు నిత్యపూజ జరుగుతుందని తెలిపారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



ప్రజావాణిలో ఫిర్యాదు తీసుకుంటున్న తహసీల్దార్

**కంగ్టి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:**
తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమనికి ఆయా గ్రామాల ఫిర్యాదుదారులు వచ్చి తమ అర్జీని తహసీల్దార్ భాస్కర్‌కు లిఖితపూర్వకంగా ఇచ్చారు. అర్జీదారులు మండలంలోని సర్దార్ తాండ వాసి స్వరప్‌చంద్ తమ తాండకు గత నెల రోజుగా మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా రావడం లేదని వారానికి కేవలం మూడు రోజులు మాత్రమే వస్తుందని, అలాగే సర్దార్ తాండలో 25కేవీ రెండు బుడ్డీలు ఉన్నాయని, వాటి తీగలు పాడయ్యాయని, అలాగే స్తంభాల వైర్లు చాలా వేలాడుతున్నాయని తహసీల్దార్‌ను ప్రజావాణిలో గ్రాస్థులు లిఖిత పూర్వకంగా ఇచ్చి శాఖాపరమైన చర్యలు అధికారులపై తీసుకోవాలని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖలకు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా తగ్గించాలి

-జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్




యూరియా సరఫరాను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి దేవకుమార్

**నర్సాపూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
రైతులు తమ పంటలపై మోతాదుకు మించి యూరియా వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సూచించారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్‌ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు జరుగుతున్న సరఫరాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ రైతులతో మాట్లాడుతూ పంటల్లో మోతాదుగురించి యూరియాను వాడటం వల్ల చీడపీడలు ఆశిస్తాయి అన్నారు. ఈ చీడపీడల నివారణ కోసం ఖర్చులు ఎక్కువై రాబడి తగ్గే అవకాశం ఉంటుంద న్నారు. ఈమేరకు రైతులు యూరియా వాడకం తగ్గించాలన్నారు. మండలానికి సరిపడా యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్‌తోపాటు నర్సాపూర్ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు విన్సెంట్ వినయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి దీపిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**వెల్దుర్తి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో అలాగే శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమవారం దుర్గాదేవిని భక్తులు ప్రతిష్ఠించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, కుంకుమార్చనలతోపాటు భక్తిశ్రద్ధలతో వేదపండితులచేత పూజాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించి ఆశీస్సులుపొందారు. అమ్మవారు బాలాత్రిపురసుందరిగా దర్శనమిచ్చారు.

## బివిఆర్ఐటితో జపాన్ వర్సిటీ ఒప్పందం

**నర్సాపూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల, జపాన్ దేశంలోని సాగా యూనివర్సిటీతో కళాశాలలో ప్రతిష్ఠాత్మక అవగాహన ఒప్పందం కుదిర్చుకుందని కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సాగా యూనివర్సిటీ జపాన్ నుంచి ప్రొఫెసర్ డాక్టర్ అకీ హీరో సుజుకి డీన్, యూకేయె నాగనో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ జపాన్ దేశం నుంచి వచ్చిన ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతవిద్య చదువుతున్న విద్యార్థులు తమ జపాన్ దేశం వచ్చి ఇంటర్న్‌షిప్స్, విద్య, ఉపాధి అవకాశాలు పొందేందుకు జపాన్ మంచిస్థానమని, స్టూడెంట్ ఎక్స్చేంజి ప్రోగ్రాండ్వారా విద్యార్థుల నుంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు జపాన్ మంచి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. జపాన్ సాగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు డాక్టర్ అకీ హీరో సుజుకి డీన్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ జపాన్, శ్రీవిష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి.విష్ణురాజు ఇరువురు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి, అవగాహన పత్రాలు మార్చుకోవడం జరిగింది. అనంతరం ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీవిద్యార్థులకు ఈవేదికపై బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్ లోగోను ఆవిష్కరించారు. ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్‌ను చైర్మన్, వైస్‌చైర్మన్ జపాన్ నుంచి వచ్చిన డాక్టర్ అకి హీరో సుజుకి, డాక్టరు యుకియో నగానో సమక్షంలో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో రవిచంద్ర, రాజగోపాల్, ఎ. రమేష్, పరుచూరి సతీష్‌చంద్ర, డాక్టర్ రాజు ఎడ్ల, రవికిరణ్, కె.ప్రణీత, లావిన ఆరోరా, ఆరోరా, వివిధవిభాగాధిపతులు, డీన్స్, ఫ్యాకల్టీమెంబర్స్, విద్యార్థులు, మేనేజర్ బాపిరాజు, ఎవో సురేష్‌లు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పోర్ట్ టూరిజం కల్చర్ మీటింగ్‌లో ఎంపి

**నారాయణఖేడ్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో సోమవారం జరిగిన ట్రాన్స్‌పోర్ట్ టూరిజం కల్చర్ కమిటీ చైర్మన్ సంజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రాన్స్‌పోర్ట్ టూరిజం కల్చర్ కమిటీ సభ్యులు జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ పాల్గొన్నారు. ఈసమావేశంలో సంగారెడ్డి - జహీరాబాద్ - బీదర్ మార్గాన్ని కర్ణాటకలో 8 కిలోమీటర్ల వరకు విస్తరించాల్సిన అవసరంపై ముఖ్య చర్చ జరిగింది. కార్యక్రమంలో రాజస్థాన్ ఎంపి రాహుల్, కర్ణాటక ఎంపి హెగ్డే (మాజీ స్పీకర్, కర్ణాటక అసెంబ్లీ), కేరళ ఎంపి జాన్ బిట్టాలు, ఎంపి సుధా నారాయణమూర్తి (ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణమూర్తి సతీమణి), బీహార్ ఎంపి తకూర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థల సేకరణ

-తహసీల్దార్ బాలలక్ష్మి



రెసిడిన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థలసేకరణ చేస్తున్న అధికారులు

**వెల్దుర్తి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం గ్రామ శివారులోని సర్వే నెంబరు 1231, విస్తీర్ణం 8 ఎకరాలభూమిని నూతనంగా బిసి రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగిందని తహసీల్దార్ బాలలక్ష్మి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌కి ఈస్థలాన్ని స్వాధీన పరుచుకోవడానికి పత్రాన్ని అందజేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈసందర్భంగా స్థలాన్ని పరిశీలించి అధికారులకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.

## సేవాలాల్ ఆలయంలో భక్తుల పూజలు..



పూజలు చేస్తున్న స్వాములు

**కంగ్టి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
కంగ్టి మండలం రాజారాంతండాలోని భవాని సేవాలాల్ ఆలయంలో సోమవారం శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాల ఘటస్థాపనతో ప్రారంభమయ్యాయి. పురోహితులు శ్రీనుమహారాజ్ స్థానిక ఆలయపూజారి శ్యామ్‌రావ్ మహారాజ్‌లు కలిసి అమ్మవారికి సంప్రదాయ పద్ధతి ప్రకారంగా అభిషేక పూజలు, కుంకుమార్చన చేశారు. తొలిరోజు ఉత్సవంలో అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించారు. ఇందులో గ్రామపెద్దలు, గ్రామస్థులు, భవానీమాత దీక్షాపరులు దేవిని దర్శించుకున్నారు. అలాగే తాండ దుర్గాదేవి భక్తులు నేటి నుండి తొమ్మిది రోజుల ఉపవాస దీక్షలు చేపడతారని అన్నారు. కార్యక్రమంలో తాండవాసులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన



పోషకాహారంపై బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్న సిడిపివో

**జోగిపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
పోషణ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం జోగిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలబాలికలకు పోషకాహారానికి సంబంధించిన అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జోగిపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ప్రియాంక చైల్డ్ హెల్ప్‌లైన్, ఉమెన్ హెల్ప్‌లైన్‌ల గురించి అవగాహన కల్పించారు. కిశోర బాలబాలికలు ఎటువంటి పోషకాహారాలు తీసుకోవాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రియాంకతోపాటు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రజిత, సూపర్వైజర్ అమృతవాణి, డిహెచ్ఈ డబ్ల్యు యాదగిరి, సిహెచ్ఎల్ ప్రశాంతి, జూనియర్ కళాశాలసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థికసహాయం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మండలపరిధి రుద్రారంగ్రామానికి చెందిన రాజు చందంపేటగ్రామ పంచాయతీ కార్యలయంలో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఆదివారం చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి మరణించాడు. పంచాయతీ కార్యదర్శి పద్మ సోమవారం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే రుద్రారం పాలకవర్గ సభ్యులు రూ.11వేల ఆర్థికసహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి మంచాల లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి శివకుమార్, స్వామిరాజ్, ప్రసాద్, నరేష్, రాజు, మధుసుదన్, స్వామి, రాజు, పోచయ్య, నర్సింలు, రాజు పాల్గొన్నారు.

## హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో దుర్గేష్‌కురుమ, ప్రభాకర్‌కురుమ నూతనంగా కార్తికేయ రెస్టారెంట్(హోటల్) ఏర్పాటు చేసినందున హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, నరసింహారెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ నర్సప్ప, ముంతాజ్, మాజీ ఎంపిటిసిలు, సంగారెడ్డి, వివేకానంద మాజీ కౌన్సిలర్, రాజుసేట్, వెంకన్న, కట్టింది సంజీవరెడ్డి, సతీష్‌సేట్, అశోక్‌గౌడ్, రాజు కురుమ కంగ్టి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మారుతి పాల్గొన్నారు.

## ఫార్మా పరిశ్రమ వద్ద గ్రామస్థుల నిరసన



ఫార్మా పరిశ్రమ ముందు నిరసన వ్యక్తంచేస్తున్న గ్రామస్థులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
ఇప్పటికే ఉన్న పరిశ్రమల కాలుష్యంతో ఇబ్బందులు పడుతుంటే మళ్లీ ఫార్మా పరిశ్రమ ఏర్పాటుచేయడం సరికాదని మండలపరిధిలోని మిర్జాపల్లి గ్రామస్థులు తెలిపారు. గ్రామశివారులో ఏర్పాటుచేస్తున్న ఫార్మా పరిశ్రమ వద్ద సోమవారం గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేశారు. పరిశ్రమ ఏర్పాటుచేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మాజీ ఉపసర్పంచి మనోజ్, ప్రభాకర్, యాదగిరి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన దుర్గమ్మ

-బాలాత్రిపురసుందరిగా అమ్మవారు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మండలవ్యాప్తంగా సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పలుచోట్ల దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసే నవరాత్రి ఉత్సవాలలోభాగంగా మొదటిరోజు అమ్మవారు బాలాత్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనం

-తెలంగాణ వ్యవసాయ విద్యాలయ శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న



సాగు పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు

**వెల్దుర్తి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
ప్రతి గ్రామానికి క్యూఎస్ఈవి క్వాలిటీ సీడ్ ఇన్ ఎవరీ విలేజ్ ద్వారా రైతులకు సాగుచేసుకోవడం కోసం నాణ్యమైన విత్తనాలను అందించామని ఆమె అన్నారు. తద్వారా ప్రతి గ్రామంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తామని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారిణి అన్నారు. సోమవారం మండలంలోని హస్తాల్‌పూర్‌గ్రామంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా పంటను సాగుచేసిన రైతుల పొలాలను ఆమె పరిశీలించారు. అలాగే మాసాయిపేట మండలంలో సైతం పరిశీలించడం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి ఎవో ఝాన్సీ. మాసాపేట ఎంఈఓ రజిత, రైతులు నరసింహారెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు

-కరస్పాండెంట్ మీన శ్రీనివాస్‌రెడ్డి

**గుమ్మడిదల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులతో సోమవారం తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండగ ఔన్నత్యాన్ని పాఠశాల విద్యార్థులకు సూచిస్తూ ఉత్సవాలను ఎవస్ విద్యా విహార్ ప్రిన్సిపల్ మీన శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలతో చిందులు వేస్తూ, బతుకమ్మ పాటలతో పాఠశాల క్రీడామైదానం నిండా అమ్మాయిలు, చిన్నారులు బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనందంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ మీనా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగ విద్యార్థుల చేత కళ్లకు కట్టినట్టుగా తెలంగాణ సంస్కృతిని భావితరాల విద్యార్థులకు తెలిపే విధంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన సద్దుల బతుకమ్మ, కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. విద్యార్థినులు, చిన్నారుల అందమైన ట్రెడిషనల్ దుస్తులు చూపరులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థికసహాయం అందజేత

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మండలపరిధి మాందాపూర్‌తండాకు చెందిన మంగ్య ఇటీవల మరణించగా, ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి రూ.5వేల ఆర్థికసహాయం పంపగా, స్థానిక బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌నాయక్, టిక్యా, మోహన్, శ్రీను, కిషన్, దంజా, హరి, రాజు అంబ్రియ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**కొండాపూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని వివిధగ్రామాలకు చెందిన 16మంది లబ్ధిదారులకు రూ.11లక్షల74వేల సిఎంఆర్ఎఫ్ చెక్‌లను టిజిఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు, సిడిసి చైర్మన్ రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింహారెడ్డి, మాజీసర్పంచ్‌లు వెంకటేశంగౌడ్, నర్సింలు, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులంతా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

**నార్సింగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
కార్మికులంతా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్వచ్ఛతాహీసేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీపరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికి ఉచితవైద్య శిబిరం నిర్వహించి, అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు, అవసరమైనవారికి మందులు పూర్తి ఉచితంగానే అందజేశారు. ఈసందర్భంగా కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఎండ, వాన, చలిని లెక్క చేయకుండా ప్రతిరోజు ఉదయం ఆరుగంటలకే రోడ్లపైకి వచ్చి చెత్త ఎత్తడం, డ్రైనేజి సమస్యలు పరిష్కరించడం, తాగునీటిని వదులడం వంటి పనులు చేస్తున్నారని తెలిపారు. వారంరోజులు కార్మికులంతా తమపనులకు దూరంగా ఉంటే వేలాదిమంది ప్రజలు అంటువ్యాధుల బారినపడే ప్రమాదముందని, సకాలంలో మంచినీరు రాక అవస్థలు పడుతారన్నారు. ఇలాంటి కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఉచితవైద్య శిబిరం నిర్వహించి, వారికి ఆరోగ్య పరీక్షలుచేయించామని, మందులు పంపిణీ చేశామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, మెడికల్ ఆఫీసర్ సత్యారత్న, సూపర్‌వైజర్ లక్ష్మి, ఎఎన్ఎంలు తేజ, జయమ్మ, శానిటరీ సూపర్‌వైజర్లు రాముల్, వంశీ, రవి, హైమత్, రంజాన్ బాషా, అనిల్, జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని ఫైల్స్‌ను భద్రపర్చాలని వినతి

**నార్సింగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మణికొండ మున్సిపాలిటీ భవనంలోని ఫైల్స్‌ను జాగ్రత్తగా భద్రపర్చాలని కోరుతూ మున్సిపల్ డిప్యూటీ డైరెక్టర్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్‌లో కలుపుతున్నారని, కొత్త భవనంలోకి మారుస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయని, ఈవిధంగా మార్చేసమయంలో ఫైల్స్‌ను మిస్ అవ్వకుండా జాగ్రత్తపడాలని అధికారులకు విన్నవించామన్నారు. ఆఫీసులోని ఫైళ్లను ఒక చోటునుంచి మరోచోటికి తరలిస్తుంటే గల్లంతయ్యే అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఐదేళ్ల మున్సిపల్ పాలకుల హయాంలో చేసిన అభివృద్ది పనుల లెక్కలు, ఏడాదికాలం అధికారుల పాలనలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణపు అనుమతులు, ఓసిలు, ఆస్తిపన్నుల వివరాలు గల్లంతయ్యే ప్రమాదమున్నట్లు మాకు విశ్వసనీయ సమాచారం ఉందని, అందుకే ముందస్తుగా ఈవిషయంపై జాగ్రత్త వహించాలని కోరుతున్నామని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు ధన్‌రాజ్, నరేందర్, కిరణ్, శ్రీకాంత్, భానుచందర్, సుమనళిని, విఠల్, బాబురావ్, దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్‌ఫెయిర్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:**
వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థినీవిద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ చీఫ్‌సైంటిస్ట్ డాక్టర్ ఎ. ఆంథోని అన్నారు. అశోక్‌నగర్‌లో గీతాంజలి ఉన్నతపాఠశాలలో విద్యార్థులు "ఫ్యూచర్ ఫియస్టా" పేరుతో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిసరాలలో ఉన్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారాలు ఆలోచిస్తే ప్రతి ఒక్కరూ ఒక శాస్త్రవేత్త అవ్వచ్చునని అన్నారు. వివిధ విషయాలకు సంబంధించిన అన్ని ప్రదర్శనలను ఎంతో ఓపికతో సందర్శించారు. ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ వర్కింగ్ ప్రాజెక్టులలో భాగంగా తెలుగులో ప్రాథమికస్థాయి అక్షరాలవిభాగం ఉన్నతస్థాయి గోల్కొండ కోట, చార్మినార్ కట్టడాలు హిందీలో సూర్య నమస్కారాలు, యోగ ఇంగ్లీషు, సేవ్ గర్ల్ చైల్డ్, తోలుబొమ్మలాట, మ్యాథ్స్, ట్రిగొనామెట్రీ, నంబర్ పరేడ్, సైన్స్ లేజర్ సెక్యూరిటీ సిస్టం(ఏఐ) నంబర్ మ్యాజిక్ బాక్స్, సోషల్, మల్టీపర్పస్ భాక్రానంగల్ డ్యాం తదితర అంశాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. రెండు రోజులపాటు సాగిన ఈ ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రథమ, ద్వితీయ స్థానాల వారికి బహుమతి ప్రదానం చేయగా పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ఇచ్చారు.

## బుద్వేల్ రైల్వేస్టేషన్‌లో వైభవంగా దేవినవరాత్రి ఉత్సవాలు

**అత్తాపూర్ సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ భవనంలో దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగాప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలాత్రిపురసుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజాకార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు. ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేదీవరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవీనవరాత్రి ఉత్సవకమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటి రోజు బాలాత్రిపురసుందరిదేవి అవతారంతో మొదలైన ఉత్సవాలు రెండవ రోజు గాయత్రీదేవి, అన్నపూర్ణాదేవి, శ్రీకాత్యాయినీదేవి, మహా లక్ష్మీదేవి, లలితాత్రిపురసుందరిదేవి, మహాచండీదేవి, సరస్వతీదేవి, దుర్గాదేవి, మహిషాసురవమర్ధినీదేవి, రాజరాజేశ్వరీదేవిగా ప్రతిరోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీపెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఆధ్యాత్మిక వాతావరణం...**
నవరాత్రి ఉత్సవాలలో భక్తులు ఉపవాసాలు పాటిస్తూ, శ్లోకాలు జపిస్తూ ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. సాయంత్రాల్లో బతుకమ్మ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. భక్తి, ఆనందం, ఆధ్యాత్మికతతో కమ్యూనిటీ భవన పరిసరాలు సందడిగా మారనున్నాయి.

## ఎఎన్ఎంలతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుంది

**సైఫాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్‌పథకంలో పనిచేస్తున్న ఎఎన్ఎంలను రాష్ట్రప్రభుత్వం యంత్రాలుగాభావించి వెట్టిచాకిరీ చేయించుకుంటూ పనిభారం మోపుతున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఎఐటియుసి సీనియర్ నాయకుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఎఎన్ఎంలు వారు చదివిన చదువులకు ఆన్‌లైన్‌లో పనులు చేయడానికి ఎలాంటి సంబంధం లేదని, రోగులను పరిశీలించేందుకు, ప్రాథమిక వైద్య సహాయం అందించేందుకు నియమించబడినవారితో ఆన్‌లైన్‌లో పనులు నిర్వహించుకుంటూ మానసికవత్తిడికి గురిచేయడం సమంజసంకాదన్నారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఆన్‌లైన్‌లో పనిభారంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.ఎస్.బోస్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు ఆన్‌లైన్ యాప్‌లను అప్లోడ్ చేసేందుకు అవసరమైన నెట్‌వర్క్, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో రాత్రింబవళ్ళు కష్టపడి సిగ్నల్స్ వచ్చినప్పుడల్లా కొంతమేర పనులు నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. సమావేశంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాసమూర్తి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బి.పద్మ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞానసరస్వతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**యాచారం,సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందవనపర్తి గ్రామంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో సోమవారం నుండి తొమ్మిది రోజులు ఆశ్వీయుజ దశిమి, శనివారం వరకు నిర్వహించనున్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రులలో అమ్మవారు 9 రకాల అలంకరణలలో దర్శనమిస్తారని ఆలయవ్యవస్థాపకులు సదావెంకరెడ్డి పేర్కొన్నారు. మానవ వికాస కేంద్రాలుగా విలసిల్లినవి మన ఆలయాలు, ఆ పరంపరను కొనసాగిద్దాం అనే ఆశయంతో నిర్మాణం జరిగి విశేష ప్రయత్నాలతో , వినూత్న పద్ధతులతో ఆలయ నిర్వహణ జరుగుతుంద న్నారు. వాటిలో బాగంగా ఈ సంవత్సర శరన్నవరాత్రి ఉత్సవాల్లో చిన్న పిల్లలు, యువత, మహిళలు పెద్దవారికి ప్రత్యేక కార్యక్రమాలు యోజన చేయబద్దాయనీ తెలిపారు. వాటిలో ముఖ్యంగా 24 వ తేదీన సుమారు 500 మంది మాతృమూర్తులలో సామూహిక లలితా పారాయణం జరుగుతున్నదన్నారు. 26న సామూహిక బతుకమ్మ అఖండ హారతి కనుమరుగవుతున్న గ్రామీణ కమ్మని పాటల బతుకమ్మ ఆటను రేపటి తరాలకు అందించాలని విశేషంగా సామూహిక బతుకమ్మ మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించ బడుతుందన్నారు.

క్షేత్రపరిధిలోని కుటుంబాలన్నింటిని అఖండ హారతిలో భాగం చేయాలనే సదాశయంతో ప్రతి ఇంటి నుండి సామూహిక బ్రతుకమ్మకు అఖండ హారతి కోసం వీలుగా మాతృమండలి సభ్యులు ఇంటింటా ఈ



నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన జ్ఞాన సరస్వతి ఆలయం

సమాచారాన్ని చేరవేస్తున్నారని పేర్కొన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా 28వ చండీ హోమంతో పాటు విశేషంగా పర్వదినాల్లో అమ్మవారికి అలంకరించిన చీరలు వేలం వేయబడుతాయని గుర్తు చేశారు.కేవలం మాతృ మండలి సభ్యుల ద్వారా అమ్మవారి ఉత్సవ ఊరేగింపు జరగడం ఇక్కడి విశేషమన్నారు.సాయంత్రం వివిధ గ్రామాల భజన మండలీలతో మాతా జాగరణ భజనలు నిర్వహించబడుతాయని, 29న విద్యార్థులతో విశేషంగా శ్రీసరస్వతి హోమం నిర్వహించ బడుతుందని, అన్ని విద్యాసంస్థలలో సరస్వతి మాత విగ్రహం ఉండాలని సంకల్పించి ఇప్పటి వరకు 252 విద్యాసంస్థలలో 252 విగ్రహాలు ప్రతిష్టించ బడినాయని అందులో భాగం గా ఈ నవరాత్రుల్లో 18 విగ్రహాలు ఆలయానికి చేర్కొని సంస్కారాలు పూర్తి చేసుకొని మరో 18 విద్యాసంస్థలకు అందించబడతాయి అన్నారు.వాహన పూజలు.. సంకల్పధ్వజ ఆవిష్కర ణఆయుధ పూజ,రాక్షస దహనం,మహర్నవమి విశేషత దృష్టా ఉదయం నుండి వాహనాల పూజలు జరుగుతాయాన్నారు. జ్ఞానసరస్వతి దేవాలయ సంకల్ప భవన్ పై ఆనాయితీ సంవత్సరంలో మూడు పర్యాయాలు సంకల్ప ధ్వజావిష్కరణ అరుగుతుందన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో యువకులను సమాజ హిత కార్యక్రమాలు ప్రోత్సహిస్తూ అండగా ఉండాలని సంకల్పం చేసి సంకల్ప ధ్వజావిష్కరణ జరుగుతుందన్నారు.అన్ని వృత్తులను సమానంగా గౌరవించాలని ముఖ్యంగా శ్రామికుల శ్రమ పట్ల అందరికీ గౌరవం ఏర్పడాలని నందినాథ క్షేత్రంలో పనిచేసే సపాయి సిబ్బందికి ఆలయంలో సత్కార కార్యక్రమం నిర్వహిస్తాము తెలిపారు. ఆయుధ పూజ మహా భారతంలో పాండవులు షమీ వృక్షంపై పెట్టిన ఆయుధాలను ఈ రోజే తీసి మళ్ళీ యుద్ధానికి తయారు అవుతారని అదే విధంగా తనుకు లభించిన వరం ద్వారా అన్ని లోకాలను హింసంచే మహిషాసుర మర్దిని అమ్మవారు ఈ ఆశ్వీయుజ నవరాత్రులలో నిత్య పుజాలు అందుకుని, దేవతలందరి ఆశీస్సులతో మహిషాసురున్ని సంహరిస్తుంది.. ఆ స్ఫూర్తిని ఇవ్వడానికి దేవతా ఆయుధాలతో పాటు మానవులు తాము జీవించడానికి వృత్తులలో వాడే అన్ని పనిముట్లను ఆయుధ పూజలో వాడడం ఇక్కడ విశేషత.

## ఇంటి వద్దకే సిఎం సహాయ నిధి చెక్కులు



లబ్ధిదారులకు చెక్కులను అందజేయిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి.

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబరు 22, (ప్రభాత వార్త :** సిఎం సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు వారి ఇంటి వద్దకే వెళ్లి సహాయ నిధి చెక్కులను అందజేయాలనే వినూత్న ప్రయత్నం మొదలుపెట్టామని ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాయలంలో సీఎం సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయ నిధికి నిరుపేదలే ధరఖాస్తు చేసుకుంటారని, వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలనే లక్ష్యంతోనే ఈ వినూత్న ప్రయత్నం చేపట్టామని అన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సహాయ నిధి చెక్కులను వారిద్వారనే అందజేసే విధంగా చూస్తున్నామని, తద్వారా ఆయా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు సహితం బహిర్గతం అవుతున్నాయని ఆయన పేర్కొనారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తునే ఉంటామని, ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. నేడు కొన్ని అనివార్యా కారణాల వల్ల కొంత మంది లబ్ధిదారులకు ఇక్కడే అందించడం జరిగిందని, లబ్ధిదారుడి ఇంటికే నేరుగా సహాయ నిధి చెక్కులను అందజేసే విధంగా తమ కృషి చేస్తున్నామని అన్నారు. సిఎం సహాయ నిధి పొందిన వారిలో ఫరూఖ్‌నగర్, నందిగామ, మద్రికల్, నవాబ్‌పేట, కొత్తకోట, పెబ్బేర్ తదితర మండలాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు 3.60500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ కౌన్సిలర్ మాధురి నందకిషోర్, ఈశ్వర్‌రాజు, కానుగు అనంతయ్య, చెట్ల పావని నర్సింహ్మా, పిల్లి శారద శేఖర్, మానస యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునందన్‌యాదవ్, కొందుర్గు మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, నాయకులు నక్కల వెంకటేష్, మహదేవ్‌పూర్ రవీందర్‌రెడ్డి, అప్పరెడ్డిగూడ మాజీ సర్పంచి జెకె నర్సింయులు, హాజీపల్లి మాజీసర్పంచి మచ్చేందర్, జంగిలి కుమార్, మల్లాపూర్, మధుసుధన్‌రావు, శేఖర్, కృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**తలకొండపల్లి,సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పులిజాల శ్రీను అకస్మాత్తుగా బుధవారం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆ కుటుంబానికిఆర్థికసాయంగారూ, 3వేల రూపాయలుసహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, పెంటయ్య గౌడ్, బొల్లు వెంకటయ్య, సుల్తాన్, జగన్, శ్రీశైలం, బాల్ చెన్నయ్య, బాలస్వామి, మైసయ్య, పాల్గొన్నారు.

## డ్రైవర్‌కు 3 నెలల జైలుశిక్ష

**సంగారెడ్డి టౌన్,సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** 2018లో రోడ్డు ప్రమాదానికి కారకుడైన డ్రైవర్‌కు 3 నెలల సాధారణ జైలు శిక్ష, 3500 రూపాయల జరిమాన విధిస్తూ ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి టి దుర్గారాణి కలిదిండి తీర్పు వెలువరించినట్లు కొండాపూర్ సిహెచ్ఓ కె సోమేశ్వరి తెలిపారు. సిహెచ్ఓ సోమేశ్వరి కథనం ప్రకారం... కొండా పూర్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ తెనుగు మల్లేశం రోడ్డు ప్రమాదానికి కారణం కాగా నాడు కేసు నమోదు చేశారన్నారు. కేసు పూర్వాపరాలను ఎపిపి టి.లతీఫ ఉర్ రహమాన్ వివరించగా న్యాయమూర్తి టి.దుర్గారాణి కలిదిండి కేసును పరిశీలించి నిందితుడు మల్లేశంకు 3 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు 3500 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. జరిమాన చెల్లించకుంటే అదనంగా మరో 15 రోజులు జైలుశిక్షను అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పు చెప్పారని వివరించారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

**నర్సాపూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** అప్పుల బాధతో ఒక యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలం తుజాల్పూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ లింగం కథనం ప్రకారం... మండల పరిధిలోని సుజాపూర్ గ్రామానికి చెందిన గాలి శివప్రసాద్(22) డీజే బాక్స్ వ్యాపారం చేస్తుండేవాడన్నారు. డీజే బాక్స్ వ్యాపారం చేయడానికి మూడు లక్షల 15 వేలరూపాయలు అప్పు గా తెచ్చాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక తండ్రి గాలి రమేష్ వద్ద బాధపడేవాడని తెలిపారు. అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపం చెంది 21వ తేదీ ఆదివారం సాయంత్రం పొలం వద్ద గల కోళ్ల ఫారానికి వెళ్లి వస్తానని తండ్రితో చెప్పి వెళ్లాడని తెలిపారు. 8 గంటల సమయం వరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి గాలి రమేష్ వెళ్లాడు. అప్పటికే శివప్రసాద్ కోళ్ల ఫారంలో రేకుల షెడ్డు పైపుకు తాడుతో ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. వెంటనే గాలి రమేష్ బంధువులతో కలిసి శివప్రసాద్‌ను నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చాడు. అప్పటికే అతడు మృతి చెందాడు. గాలి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి లింగం తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 దరఖాస్తులు అందా యని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి వివరించారు.ఈ కార్య క్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డిఆర్ఓ పద్మజా రాణి కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్క వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో సోమవారం దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఘట్‌కేసర్, ఎదులాబాద్, అవుషాపూర్, అంకుశాపూర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, మద్రిపల్లిగూడలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలలో అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్ శ్రీనవశక్తి దేవాలయం కళ్యాణకామేశ్వరీ ఆలయం, శ్రీవిశ్వేశ్వరగిరి క్షేత్రం, బాలాజీనగర్ గీతమందిర్, గురుకుల్ మైదానం, పాత మున్సిపల్ మండపంవద్ద, నాగులమ్మ దేవాలయం, శివారెడ్డిగూడ మల్లికార్జునస్వామి ఆలయం, ఎదులాబాద్ శ్రీమల్లిఖార్జునస్వామి శ్రీభ్రమరాంబికాదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజుఅమ్మవారుశ్రీబాలత్రిపురాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రతిరోజు ఒక రూపంలో అలంకరించి ప్రత్యేకపూజలుచేయనున్నట్లు తెలిపారు. సోమవారం శ్రీబాల ్త్రిపుర సుందరీదేవి అలంకారంలో 23న శ్రీగాయత్రీదేవి, 24న శ్రీఅన్నపూర్ణదేవి, 25న శ్రీకాత్యాయినిదేవి, 26న శ్రీమహాలక్ష్మిదేవి, 27న శ్రీలలిత త్రిపురసుందరీదేవి, 28న శ్రీమహాచండీ-గౌరీదేవి, 29 శ్రీసరస్వతీదేవి, 30న దుర్గాష్టమి సందర్భంగా శ్రీదుర్గాదేవి, అక్టోబర్ 1న మహర్నవి సందర్భంగా శ్రీమహిషాసుర మర్ధిని, 2న దసరా సందర్భంగా శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వహకులు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుం దని జిల్లా అదనపుకలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమ వారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు.ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. దరఖాస్తు దారులకు న్యాయం చేసి తిరిగి దరఖాస్తు పెట్టుకోకుండా చూడాలన్నారు. 174 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో డిఆర్వో నాగరాజమ్మ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాకర్‌వార్త :** ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందా యన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ ప్రారంభం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ పండుగను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు.మొదటిరోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారు లతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగను గ్రామాలు, పట్టణాలలో మహిళలు ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు. కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్ , పిడి ఐసిడిఎస్ లలితకుమారి, రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ, కలెక్టరేట్‌లోని సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి ఆక్రమిస్తున్నారని బాధితుల ఆందోళన



**కీసర, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామసర్వేనెంబర్ 385 లోని పట్టాదారులను బెదించి భూమి కబ్జా చేస్తున్న సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు రజితరెడ్డి, రేఖారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ సర్వేనంబర్ 385 లో తమకు సంబంధించిన ఎకరం భూమిని సుబ్బారెడ్డి అనే వ్యక్తి 50 మంది గుండాలతో వచ్చి కబ్జా చేయడానికి వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. రోడ్డు మార్గంలో భూమి ఉండటం వల్ల సుమారు రూ.50 కోట్లు విలువ చేసే స్థలాన్ని సుబ్బారెడ్డి, ఫేక్ డాక్యుమెంటు సృష్టించి తమ స్థలంలో ఉన్న ప్రహారిగోడ ప్రీకాస్ట్ వాల్స్, చెట్లను ధ్వంసం చేసి మమల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు స్పందించి కబ్జాదారుల నుంచి తమ స్థలాన్ని కాపాడి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## రైతు ఋణమాఫీపై సచివాలయముట్టడికి యత్నం

**-రైతులు, నాయకుల అరెస్ట్..పీఎస్ ముందు ధర్నా**

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** రైతుల ఋణమాఫీపై విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న పక్షపాతధోరణి సరైనదికాదని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్ సహకార సంఘంలో అర్హు లైన 1,189 మంది రైతులకు ప్రభుత్వం ఋణమాఫీ అమలు చేయాలనితహశీల్దార్ కార్యాలయం మందు ఉమ్మడి ఘట్‌కేసర్ మండల ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రైతుల రిలేనిరాహారదీక్షలు సోమవారంతో 13వ రోజుకు చేరుకుంది. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి దీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావంతెలిపారు.అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు రైతు ఋణమాఫీ సాధన సమితి సభ్యులు వాహనాలలో హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించేందుకు తరలివెళ్లారు. సెక్రటేరియేట్ ముందు పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. పోలీసులు వారిని మీడియాతో మాట్లాడనీయకుండా అదుపులోకి తీసుకొని నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించగా పీఎస్ మందు బైఠాయించి ధర్నా చేశారు. సాయంత్రం వరకు పోలీసుల అదుపులో ఉన్న రైతులను సాయంత్రం విడుదల చేయడంతో ఘట్‌కేసర్‌కు చేరుకున్నారు. ఆర్ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కంట్లం గౌరీశంకర్, సొసైటీ డైరక్టరు రేసు లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, వేముల మహేశ్వర్‌గౌడ్, ఎర్రోళ్ల మురళీ, నాయకులు బొక్క క్రిష్ణారెడ్డి, కంట్లం శివకుమార్, కళ్లెం రవికాంత్‌రెడ్డి, బొక్క రవీందర్‌రెడ్డి, జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, చింతల భాస్కర్‌రెడ్డి, కొలిచెలిమి మల్లేశ, సాయిలు, చింతల గోపాల్‌రెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## భూసేకరణ వేగవంతం చేయాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ 22, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తిచేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాల యం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్నిపనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్నభూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.

## రెయిన్ కోట్లు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ



**వికారాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ డీజీపీ కార్యాలయం నుంచి అందించిన ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్ల ు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సోమవారం హోంగార్డులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హోంగార్డులు అంతర్భాగమని, నిరంతరం పోలీసులతో భుజం భుజం కలిపి సేవలందిస్తున్నారని అన్నారు. వర్షం, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో నూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా హోంగార్డులు తమ విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ జాకెట్లు, రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హోంగార్డులు క్లిష్టమైన బందోబస్తు విధులు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, వివిధ సందర్భాలలో పోలీసులకు కీలకమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో నూ వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని, ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, ఎన్నికల సమయంలో నిరంతరాయంగా తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. హోంగార్డులు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తనని సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. హోంగార్డుల సంక్షేమానికి పోలీసులు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఆర్ఐ దేవిడ్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్ పాషా పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి



**కేశంపేట సెప్టెంబరు 22 ప్రభాతవార్త**

కేశంపేట మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టీ రాజేందర్ రెడ్డిని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గామాతకు కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు



**శామీర్‌పేట్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** అలియాబాద్ బస్టాప్ హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతను మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి సోమవారం దర్శించుకున్నారు. దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నిర్వాహకులు దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డితో పాటు మధుసూధన్‌రెడ్డి, ఎం.నరసింహ, ఎ.కార్తీక్, బి.రాజు, వి.సంజీవరెడ్డి, గుదె కుమార్ పాల్గొన్నారు.






## ఎంగిలి పూల రోజు వెలగని మున్సిపల్ లైట్లు

**చేర్యాల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

తొలి రోజు మొదలైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయడంలో చేర్యాల మున్సి పల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. తెలం గాణ సాంప్రదాయం ప్రకారం తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు.ప్రతి ఏడు బతుకమ్మ వేడుకలను రాష్ట్రప్రభుత్వం ఘనంగా నిర్వహించేది. కాని ఈ ఏడాది ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం కార ణంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకునే విధంగా లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ వేడుకలకు మున్సిపల్ అధికారులు నామమాత్రంగా ఏర్పాట్లు చేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని వీధుల్లో బతుకమ్మ ఆడుకు నేందుకు స్థల ఏర్పాటుతోపాటు లైట్లు ఏర్పాటు చేయకపోగా, మరికొన్ని ప్రదేశాల్లో అక్కడక్కడ లైట్లు వెలగకపోవడంతో చీకట్లోనే పండుగను జరుపుకు న్నారు. ఈ విషయంపై కొంతమంది సోషల్ మీడియా లో పోస్టులు పెట్టి కామెంట్ చేయడంతో చర్చనీయాం శంగా మారింది. జిల్లా కలెక్టర్ చేర్యాల మున్సిపల్ కార్యాలయంపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**సొంత ఖర్చులతోనే ఏర్పాట్లు చేసుకొంటున్నాం...**

బతుకమ్మ వేడుకలకు చేర్యాల మున్సిపల్ అధికా రులు ముందుస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో పట్టణం లో సొంత ఖర్చులతో సౌకర్యాలు ఏర్పాటు చేసు కుంటున్నామని ప్రజలు తెలుపుతున్నారు. కొంత మంది కాలని వాసులు మున్సిపల్ అధికారులకు ఇరవై రోజుల క్రితమే సౌకర్యాలు కల్పించాలని దర ఖాస్తు చేసుకున్నా ఇటువైపు కన్నెతి చూడలేద న్నారు. దీంతో ఎంగిలిపూల రోజు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

**మున్సిపల్ కమిషనర్ నాగేందర్‌ను వివరణ ...**

టెక్నికల్‌సాంక్షన్ ఈనెల 16న వచ్చిందని మున్సి పాలిటికి నిధులు రూ.8లక్షలు మంజూరు కాగా టెండర్‌కు ప్రకటన వేయడానికి సమయం పట్టిందని తెలిపారు. కాని ఏదిఏమైనా టెండర్ ఖరారు కాక ముందే ఓ కాంట్రాక్టరును వెంటపెట్టకుని ముందస్తు పనులు చేయించడంపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. గతంలోనూ టెండర్ లేకుండానే పనులు చేయించినట్లు సమాచారం.

దీంతో మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్ దృష్టి సారించి మున్సిపాలిటీ నిధులు పక్కదారి పట్ట కుండా చూడాలని అలాగే గతంలో జరిగిన టెండర్ల పై విచారణ చేస్తే మరెన్నో భాగోతాలు బయట పడతాయని పలువురు అనుకుంటున్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,22 (ప్రభాతవార్త):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని పూర్తి స్థాయిలో నెరవేరుస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గుర్రంపల్లి గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 3.50లక్షల పనులకు, రావిర్యాల గ్రామంలో అదనపు పాఠశాల భవన నిర్మాణానికి రూ. 30లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాధిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామాలను పట్టణాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని పెర్కొన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, బిసిసెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, మాజి సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్, నాయకులు చందునాయక్, వెంకటేష్, నర్సింహాలు, తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గులో ..**

కొందుర్గు మండల కేంద్రంలో సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబాకర్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబాకర్ డబ్బులను వృధా చేయకుండ జాగ్రత్తగ వాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిదిస్తున్న డబ్బులు పెళ్లి కూతురు తల్లిదండ్రులకు ఎంతగానో ఉపయోగ పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆజంఆలీ, ఎంపిడిఓ లక్ష్మి అనురాధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మల్లెష్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,22 (ప్రభాతవార్త):** అంగన్‌వాడ్లి ద్వార అందజేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూపర్‌వేజర్ శివరాణి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో గల అంగన వాడి సెంటర్‌లో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యకమ్రంలో పాల్గొన్న శివరాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మంచి విద్యను అందిం చాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త అనీస్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వేజర్ శివరాణి

## అరెస్టులు చేసి అడ్డుకోలేరు

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,22 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేసిన ఉద్యమాలను అడ్డుకోలేదని ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ నాయకుడు మోతి లాల్‌రాయక్ అన్నారు. సోమవారం ఎల్‌హెచ్‌పిఎస్ ఆద్వర్యంలో ముఖ్య మంత్రి ఇట్టి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎల్‌హెచ్‌పీఎస్ నాయ కులను ముందస్తు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన పెర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండ అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన తమకు అన్యాయం చేస్తే బంజా రాల సత్తా చూపిస్తామని హెచ్చ రించారు.



మోతిలాల్‌న్లు అరెస్టు చేసిన పోలీసులు

### మహిళల ఆరోగ్యం కోసం

## స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్

**ధారూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ క్యాంపుల ు నిర్వహిస్తుందని డాక్టర్ జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగసమందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో ప్రత్యేక వ్యాధులకు గర్భకోశ వ్యాధులు, ఎముకల వ్యాధులు, కంటి,చెవి ,ముక్కు, గొంతు, చర్మ సంబంధిత వ్యాధులు, మానసిక వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ ఇతర అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్స కోసం మందులు ఇచ్చామని చెప్పారు.వైద్య శిబిరంలో మొత్తం 189 మంది వైద్యం కోసం వచ్చారని అందులో పురుషులు 64 మహిళలు 125 మంది ఉన్నారన్నారు. ఇందులో పరీక్షలు నిర్వహించి కొందరిని కౌన్సిలింగ్ ఈయగా మరికొందరికి వికారాబాద్‌కు చికిత్స నిమిత్తం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, హిమబిందు, దివ్య ఉష, ప్రశాంతి ,ప్రసన్న, యశస్విని, సి హెచ్ ఓ మహమ్మద్ అలీ, రేణు కుమార్, విజయభాస్కర్, రాజేందర్ ,జంగయ్య, ఉమా, ప్రీతమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**ధారూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన ధారూర్ లోని చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఈ నెల 20 న పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరీ భా నుప్రసాద్ (19) ద్విచక్ర వాహనంపై(టీ ఎస్ 34హెచ్ 5695)ఇంటికి వెళ్తుండగా, ధారూర్ మండల పరిధిలోని గట్టేపల్లి గేటు సమీపంలో రాగానే ట్యాంకర్ కు ఢీకొన్నాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు టాంకర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**షాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తన నివాసంలో "టీయూ డబ్ల్యూజేఎఫ్ మూడవ మహాసభ వాల్ పోస్టర్" ను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల డివిజన్ జర్నలిస్టులకు ప్రమాద బీమాకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని ముద్దెంగూడ, కేశవగూడ, షాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్నగర్, బొబ్బిలిగామ తదితర గ్రామాల్లో సోమవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి మంటపాలు విద్యుత్ కాంతులతో అలంకరించారు. మొదటి రోజు శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాదం చేశారు.



### అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో ..

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో సోమవారం తత్వనంద మహర్షిచే గోపూజ, ధ్వజరోహణ పూజలు చేశారు. ధ్వజరోహణ పూజ కార్యక్రమానికి ఆలయ ట్రస్టు సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, నాయకులు కొంతం శంకర్ రెడ్డి, చిన్న నర్సింహులు గౌడ్, కొంతం అంజిరెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లిశేఖర్ ముదిరాజ్, సామల సందీప్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నానావత్ బిక్కునాయక్, అబ్బవతి నర్సింహ, జితేందర్ నాయక్, కెఎం. రెడ్డి, తౌర్యనాయక్, యంజాల బాస్కర్ గౌడ్, సామల కొండల్ రెడ్డి, ఆలయ అర్చకులు కార్తీక్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో..

**మేడ్చల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** మేడ్చల్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో అమ్మవారి విగ్రహలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మేడ్చల్ గడిమైసమ్మ ఆలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వివిద కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రతిష్టించిన అమ్మవార్లను స్థానికులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.



గడిమైసమ్మ ఆలయంలో భక్తులకు బాలత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

## నాలా సమస్యను పరిష్కరించాలి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్ల వద్ద నాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఏఈ పరమేశ్‌ను సోమవారం కాలనీవాసులతో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. జోడిమెట్ల వద్ద వర్షంనీటితో పాటు మురుగునీరు నిరంతరం ప్రవహిస్తున్నందున నాలా ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి జోడిమెట్ల నాలా ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఏఈని కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు సామల బుచ్చిరెడ్డి, దాసరి శంకర్ గౌడ్, అముదాల శ్రీశైలం గౌడ్, బద్దం యాదగిరి రెడ్డి, సామల సందీప్‌రెడ్డి, ఆకిటి కృష్ణారెడ్డి, బాలయ్య, వెంకట్‌రెడ్డి, జటావు నరసింహ తదితరులున్నారు.



ఏఈ పరమేశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి



కమిషనర్ శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

## దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

**ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** రానున్న దసర పండుగ ఉత్సవాలకు ఆనవాయితి కొనసాగిస్తూ అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని బిజేపి నాయకులు సోమవారం స్థానిక మున్సిపాలిటి కమిషనర్ శంకర్‌నాయక్‌కు విన్నవించారు. మున్సిపాలిటి పాలకవర్గం లేనందున పూర్తి బాధ్యతతో ఆమనగల్లు ప్రజల మనోభావాలకనుగుణంగా హనమాన్‌దేవాలయం వద్ద సద్దుల బతుకమ్మ, రావణ దహన కార్యక్రమ వేడుకలు, అంతర్గత రోడ్ల శుభ్రత, కోతకు గురైన మట్టిరోడ్ల గుంతలు మూయడం వంటి ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. ఇంతకుముందు ఆమనగల్లులో జరిగిన వేడుకల ఆనవాయితీ తీరును వారు కమిషన్‌కు వివరించారు. ఈమేరకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బిజేపి నాయకులు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు గోరటి నర్సింహ, చెక్కాల లక్ష్మణ్, మున్సిపాలిటి అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, శ్రీకాంత్‌సింగ్, చెన్నకేశవులు, రాములునాయక్, పాష, రవిరాథోడ్ ఉన్నారు.

## ఎమ్మెల్యే వీడియో మార్ఫింగ్‌పై ఫిర్యాదు



సిఐ జానకిరామ్‌రెడ్డికి ఫిర్యాదుపత్రం అందజేస్తున్న విజయ్‌రాథోడ్

**ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వీడియోను మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారానికి పాల్పడిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ కెఎన్‌ఆర్ యువసేన జిల్లా ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్‌రాథోడ్ సోమవారం ఆమనగల్లు సిఐ జానకిరామ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెల్దండ మండలం మర్రిగుత్త తండాకు చెందిన విస్లావత్ విజేశ్ తలకొండపల్లి చర్చావేదిక వాట్సాప్ గ్రూప్ కేంద్రంగా మార్ఫింగ్ వీడియోను ప్రచారం చేసినట్లు ఆయన రాతపూర్వక ఫిర్యాదులో పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించి ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించిన విజేశ్‌పై కేసు నమోదు చేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. విజయ్‌వెంట మేడిగడ్డతండా కాంగ్రేస్‌నాయకులు సురేశ్‌నాయక్, హరిలాల్ తదితరులు ఉన్నారు.

## కోతుల బెడద నుంచి రక్షించండి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

**ధారూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** కోతుల బెడత నుంచి రక్షించాలని ధారూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు దావూద్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో గ్రామస్థులతో కలిసి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పొలాల వద్ద ఏ పంట వేసిన దక్కకుండా కోతులు నాశనం చేస్తున్నాయని చెప్పారు. రైతులు కోతుల బెడద నుండి తప్పించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందినీ అన్నారు.

## చెత్తను బయట వేస్తే ఖబడ్దార్

### హాస్టల్ నిర్వాహకులపై జరిమానా

**మేడ్చల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని వేణు బాయ్స్ హాస్టల్‌లోని చెత్తను బయట పారేసి కాలుస్తున్న నిర్వాహకులపై మున్సిపల్ అధికారులు దూకుడు చూపారు. ఈ సంఘటనపై మున్సిపల్ అధికారులు జరిమానా విధిస్తూ రూ. 15 వేలు వసూలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే ఖబర్దార్ అంటూ కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. చెత్తను తగలబెట్టినా చర్యలు తప్పవని, పర్యావరణాన్ని కాలుష్యం చేస్తే గట్టి జరిమానాలు విదించక తప్పదని ఘాటుగా హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణ కోసం ఇలాంటి చర్యలు అవసరమని, ఇకపై నిబంధనలను అతిక్రమించినవారిని విడిచిపెట్టబోమని హెచ్చరిక జారీ చేశారు. హాస్టల్స్, వ్యాపార సంస్థలు, రెస్టారెంట్లు సహా ప్రతి ఒక్కరు పర్యావరణ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పట్టణంలో రోడ్లపై చెత్త వేయడం, చెత్తను తగలబెట్టడం చట్టవిరుద్ధమని, మున్సిపల్ వాహనాలు డోర్ టూ డోర్ వచ్చి చెత్త సేకరిస్తున్నాయని, అందరూ ఆ వాహనాలకే చెత్తను అందజేయాలని కోరారు. లేనిపక్షంలో మరింత కఠి నమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఇన్‌చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ చందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



జరిమానా విదిస్తున్న మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్



డాక్టరేట్ అందుకుంటున్న బారాది లావణ్య

### బారాది లావణ్యకు బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్

## యూనివర్సిటీ డాక్టరేట్

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి కృషి

**షాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ముద్దెంగూడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య అన్నారు. మండల పరిధిలోని ముద్దెంగూడలో రూ.60 వేల సొంత నిధులతో రెండు బోరుమోటర్లను బిగించి, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేసా నన్నారు. గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మసుదర్శన్, పంచాయితీ కార్యదర్శి శోభ, గ్రామస్తులు పాపిరెడ్డి, శంకర్, శ్రీను, ప్రభాకర్, సాయికృష్ణారెడ్డి, సుధాకర్, చంద్రయ్య, శేఖర్, పాండు, రాజు, అంజిరెడ్డి, శ్రీశైలం, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



ముద్దెంగూడలో బోరుమోటర్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపిటిసి

## యూరియా పంపిణీపై ఆకస్మిక తనిఖీ

**ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల మండలాలో సోమవారం జిల్లా వ్యవసాయాధికారిణి ఉషా ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఆయా మండలాలో యూరియా నిల్వలను ఆమె ఏడి శోభారాణితో కలిసి పరిశీలించారు. ఆమనగల్లు 40, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు 50టన్నుల యూరియా విడుదలయ్యాయి. ఈమేరకు ఆమె యూరియా పంపిణిని ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈసంధర్భంగా ఆమె పలువురు రైతులతో కలిసి మాట్లాడారు. యూరియా గురించి రైతులు ఆంధోళన చెందవద్దన్నారు. అవసరమైన యూరియాను రైతులకు పంపిణి చేస్తామన్నారు. అపోహాలకు గురైన కొంతమంది రైతులు వచ్చే సీజన్‌కు భద్రపరిచేందుకు తొందరపడుతున్నారన్నారు. ఇలా చేయవద్దని అధికారి సూచించారు. రాబోవు రోజుల్లో యూరియా కొరత ఉండదని సూచించారు. అభద్రతకు లోనుకాకుండా సక్రమంగా యూరియాను పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఏడిఓ శోభారాణి, అధికారులు ఏఓలు కవిత, ఏఈఓలు శ్రీకాంత్‌రెడి, మీనాక్షి, గాయత్రి, ఆయా డీలర్లు తదితరులు ఉన్నారు.



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉషా



బతుకమ్మ ఆడే ప్రాంతంలో గుంతలమయంగా ఉన్న రోడ్డు

## బతుకమ్మ వేడుకల్లో అవస్థలు

### చీకట్లోనె బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**మేడ్చల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ ఆడబిడ్డల పండుగగా, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగ మేడ్చల్‌లో ఘనంగా ప్రారంభమైనా, మేడ్చల్ తుమ్మ చెరువు వద్ద జరిగిన వేడుకల్లో అవ్యవస్థలు బహిర్గతమయ్యాయి. ముఖ్యంగా చెరువువద్ద లైటింగ్ సదుపాయం లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు చీకట్లోనే బతుకమ్మ ఆడుకోవాల్సి రావడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. సాయంత్రం వేళ చెరువు వద్ద చేరిన వేలాది మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకోవడానికి సిద్ధమయ్యారు. అయితే, సరైన లైటింగ్ లేకపోవడంతో వాతావరణం అసురక్షి తంగా మారింది. అధికారులు మాటలు చెప్పడమే తప్ప, అమలు మాత్రం శూన్యమని, మాకోసం ఏర్పాట్లు ఎక్కడ అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆవేదన – అధికారుల నిరక్ష్యం**

తాగునీటి సమస్యలు, మురుగు కాల్వలు, రోడ్ల సమస్యలతో ఇప్పటికే ఇబ్బంది పడుతున్న మేడ్చల్ ప్రజలకు, ఇప్పుడు బతుకమ్మ పండుగలో కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదురవడం ఆగ్రహానికి గురిచేస్తోంది. ఆడ బిడ్డలు గౌరవంతో ఆనందంగా ఆడుకునే బతుకమ్మ పండుగకు ఇక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడం మున్సిపల్ అధికారుల నిరక్ష్యాన్లికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు.

**భద్రతా లోపం**

లైటింగ్ లేకపోవడంతో పాటు చెరువు చుట్టూ భద్రతా చర్యలు కూడా లేకపోవడం పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు వందల సంఖ్యలో వస్తారు. చెరువు వద్ద కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోవడం దారుణం. ఎవరైనా ప్రమాదానికి గురైతే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు.

**రాజకీయ విమర్శలు**

బతుకమ్మ పండుగలో ఏర్పాట్ల లేమిపై రాజకీయ వర్గాలు కూడా స్పందించాయి. ప్రతి సంవత్సరం ప్రజలే స్వయంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు పండుగ కోసం డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతారు కానీ ప్రజలకు కనీస సౌకర్యాలు అందించడం మాత్రం మరిచిపోతున్నారు. బతుకమ్మలాంటి రాష్ట్ర పండుగను ఇలా నిరక్ష్యం చేయడం సిగ్గుచేటని బీజేపీ నాయకులు విమర్శించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ గౌరవమని, దానిని కాపాడడం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని, తుమ్మ చెరువు వద్ద తగినంత లైటింగ్ సదుపాయం కల్పించాలని, భద్రతా బందో బస్తు కోసం పోలీసులు, మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలనిప్రజలు కోరుతున్నారు. చెరువు వద్ద ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, పండుగ ముగిసే వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే, బతుకమ్మ పండుగకు అవమానం కాకుండా ఉండదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు.